

# నీడనివ్వని చెట్లు

— ప్రతాప రవిశంకర్

"ఇంటర్‌వ్యూ ఎలా జరిగింది?" అడిగాడు శివశాస్త్రి, పెద్దకొడుకు రామనాథాన్ని.

రామనాథం మొహం కళావిహీనంగా ఉన్నది. దాన్ని బట్టే శివశాస్త్రి తన కొడుకు ఇంటర్‌వ్యూ బాగా చెయ్యలేదని గ్రహించాడు. అయినా అడిగాడు

"ఇంటర్‌వ్యూ బాగానే చేశాను. కాని, నీకు తెలియనిది ఏముంది? డబ్బు పెడితేనో, రికమెండేషన్ ఉంటేనో కాని ఈ ఉద్యోగం నాకు రాదు" అన్నాడు చప్పగా.

"మామూలేగా ఇదంతా? ఇంతకూ నిన్ను ఇంటర్వ్యూ చేసిన ఆఫీసర్ పేరేమిటి? ఆయన ఎక్కడ ఉంటాడు? ఎటువంటి మనిషి?" అని అడిగాడు కొడుకును.

"ఆయన పేరు జగన్నాథరావు. ఈ ఊళ్ళోనే క్లాక్‌టవర్ దగ్గర ఇల్లు. మనిషి మంచివాడే. కానీ, ఏం లాభం?" అన్నాడు పెదవి విరిచి.

"అలా అనకు. మనకు అదృష్టం కూడా ఉండాలి. మన ప్రయత్నం మనం చెయ్యాలి. ఆ తరవాత దైవకృప. నేను వెళ్ళి ఆయన్ను కలుసుకుని మాట్లాడతాను. మన కుటుంబ పరిస్థితి గురించి చెబుతాను. వింటాడో!" అని అక్కడ నించి బయటికి వెళ్ళాడు శివశాస్త్రి.

రామనాథం అక్కడే ఉన్న బెంచి మీద కూలబడ్డాడు, నిరాశగా.

"దిగులు పడకురా, రామం. మన గీత మంచిదయితే తప్పకుండా ఉద్యోగం వస్తుంది. మీ నాన్న నిన్ను తను చేసే వృత్తి పౌరోహిత్యంలోకి దించుతానన్నా వద్దని పట్టుబట్టి నిన్ను బి. ఎ. వరకు అష్టకష్టాలు పడి చదివించాను. ఇప్పుడు నీ మీదే నా ఆశలన్నీ. మీ నాన్నకూ వయసు పైబడింది. కుటుంబ భారం నువ్వే మొయ్యాలి. కాని, నీకు చదువు అయిపోయి నాలుగేళ్ళయినా ఇంతవరకూ ఉద్యోగం దొరకలేదు. మీ నాన్న అన్నట్టుగా నిన్ను పౌరోహిత్యంలోకి దించినా బాగుండేదేమోనని నాకు ఇప్పుడు అనిపిస్తూంది" అన్నది తల్లి.

రామనాథం మాట్లాడలేదు. ఆలోచిస్తున్నాడు ఉద్యోగం గురించి. ఈ జన్మలో తనకు ఉద్యోగం వస్తుందా? తల్లి అన్నట్టు తను పౌరోహిత్యంలోకి దిగినా బాగుండేదేమో? ఛీ... పౌరోహిత్యమా? వద్దు. గుండు చేయించుకుని, పిలక పెట్టుకొని తిరగాలి. తనకు వద్దు ఆ వృత్తి.

అతను అలా ఆలోచిస్తూ ఉండగానే రెండవ చెల్లెలు సుమతి లోపలికి వచ్చి, "ఏరా అన్నయ్యా, ఈ ఇంటర్వ్యూ కూడా ఖాళీయేనా?" అని అడిగింది.

"నువ్వు నోరు ముయ్యవే. వాడి ఉద్యోగం ఇంట్లో అందరికీ ఎగతాళి అయింది. అవతలికి వెళ్ళు" అన్నది తల్లి.

రాత్రి ఏడు గంటలు దాటుతూంది.

వంట ప్రయత్నంలో ఉన్నది రామనాథం తల్లి. ఆమె ఏ పని చేస్తున్నా ఆలోచనలన్నీ కొడుకు ఉద్యోగం గురించే. 'ఇంట్లో పెళ్ళికి ఎదిగిన ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇంకో ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. వాళ్ళకు చదువు చెప్పించాలి. ఆడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలి. ఆయనలో వృద్ధాప్యం చోటు చేసుకున్నది. రామనాథం ఈ బాధ్యత లన్నింటినీ సక్రమంగా నిర్వర్తించగలడా? అసలు వాడికి ఇంత వరకు ఉద్యోగం లేదు. అంతా ఆ దేవుడి దయ' అనుకున్నది ఆమె.

ఎనిమిది గంటలు దాటుతూ ఉండగా గబగబా లోపలికి వచ్చాడు శివశాస్త్రి. ఆయన మొహంలో కనపడుతున్న వెలుగును చూసి, "ఏమయిందండీ వెళ్ళిన పని?" అని అడిగింది భార్య.





"రామనాథం! మనం అదృష్టవంతులం. ఆ ఆఫీసర్‌తో మాట్లాడాను. మన కుటుంబ పరిస్థితులన్నీ ఆయనకు వివరించి చెప్పాను. ఆయన ఇన్నీ విని అడక్కుండా నీకు ఉద్యోగం ఇస్తానని మాట ఇచ్చాడు" అన్నా డాయన సంతోషంగా.

ఆ మాటలు వినగానే రామనాథం తేలికగా నిట్టూర్పు విడిచాడు. అతని తల్లి — "ఆ దేవుడికి ఇన్నాళ్ళకు దయ కలిగింది. ఈ నా సంతోషానికి మితిమేరలేదు" అన్నది.

*  *  *  *

రామనాథానికి హైదరాబాద్‌లో ఉన్న మెయిన్ బ్రాంచిలో ఉద్యోగం ఇచ్చారు.

అతను ఆ రోజు రాత్రి పది గంటలకు బయలు దేరే బస్సులో హైదరాబాద్ ప్రయాణమయ్యాడు. బస్సు డిపోకు అతని తల్లి, తండ్రి, ఇద్దరు చెల్లెళ్ళూ, తమ్ముళ్ళిద్దరు — అంతా వచ్చారు. రామనాథం ఇంకో పదినిమిషాల్లో బస్సు బయలుదేరుతుం దనగా బస్సులో ఎక్కి కిటికీ వారగా తన సీట్లో కూర్చున్నాడు.

"జాగ్రత్త నాయనా. హైదరాబాద్ నీకు కొత్త. ఎట్లా ఉంటావో ఏమో? ఆరోగ్యం జాగ్రత్త. మంచి గది చూసుకుని అందులో ఉండు. హోటళ్ళలో ఉండకు నాన్నా" అన్నది తల్లి.

తల ఊపాడు రామనాథం.

"వెళ్ళగానే ఉత్తరం వ్రాయి. నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో. ఈ నా భారం తీరిపోయినట్లే. ఇహ అమ్మ చెల్లెళ్ళకి చదువు చెప్పించినందుకు ఉద్యోగం వచ్చింది. ఈ కుటుంబ భారమంతా నీదే. నెలకు రెండు ఉత్తరాలు వ్రాస్తూ ఉండు" అన్నాడు శివశాస్త్రి.

రామనాథం మాట్లాడలేదు. అతనికి తండ్రి మాటలు వినిపించాయి. ఎప్పుడెప్పుడు బస్సు బయలుదేరుతుందా అని ఎదురుచూస్తున్నాడు.

"ఒరేయ్, అన్నయ్యా! నీ మొదటి నెల జీతం తీసుకోగానే మంచి చీర ఒకటి కొని పోస్టులో నాకు పంపించరా" అన్నది పెద్ద చెల్లెలు.

"నువ్వు నోరు ముయ్యవే. నీ కెప్పుడూ చీరెల గొడవే!" విసుక్కున్నది తల్లి.

"అమ్మా! నాకు చీరలు వద్దు కానీ, నేను నెల రోజుల తరవాత హైదరాబాద్ వెళ్ళి అన్నయ్య దగ్గర రెండు నెలలు ఉంటానే" అన్నది రెండవ కూతురు.

"అట్లాగేలే" అన్నది తల్లి.

రామనాథం తమ్ముళ్ళిద్దరూ వచ్చే పోయే బస్సులను చూస్తూ నిలబడ్డారు.

డ్రైవర్ వచ్చాడు.

బస్సు స్టార్టయింది. రామనాథం హాయిగా గాలి పీల్చుకున్నాడు.

"ఉంటాం నాయనా. వెళ్ళగానే ఉత్తరం వ్రాయి. అశ్రద్ధ చేయకు" అన్నారు అతని తల్లి, తండ్రి.

బస్సు కదిలింది.

రామనాథం చెల్లెళ్ళిద్దరూ చేతులు ఊపారు, అక్కడే నిలబడి.

బస్సు వెళుతూంది. రామనాథం హైదరాబాద్‌లో

తను మనిషేమీ చచ్చిపోలేదని ఉత్తరం
రాయటం మొదలు పెట్టాడు.

* * *

హైదరాబాద్‌లో రామనాథానికి నెలకు మూడు వందల
రూపాయలకు ఒక గది అద్దెకు దొరికింది.
అతనికి ఉద్యోగం కూడా బాగానే దొరికింది.
మంచి జీతం. జీవితం అతనికి ఎంతో సుఖ
మయంగా అనిపించింది.

అతను మొదటి నెల జీతం తీసుకోగానే వంద
రూపాయలు తల్లిదండ్రులకు పంపించాడు. కాని,
ఆ తరువాతి నెల మాత్రం అతను ఒక్క రూపాయి
కూడా ఇంటికి పంపించలేదు.

ఈ రెండు నెలల కాలంలోనూ రామనాథంలో
అణగిమణగి ఉన్న కోరికలన్నీ ఒక్కొక్కటే బయటికి
రావటం మొదలు పెట్టాయి. ఇన్నాళ్ళూ డబ్బు
లేని కారణం చేత అతనిలో బయటపడకుండా
అణిగి పోయి ఉన్నాయి. ఈ రోజు నెలకు ఏడువందల
రూపాయల జీతం అతనికి రావటం మొదలుపెట్టేసరికి
రామనాథం పూర్తిగా తన గురించి, తన కుటుంబ
పరిస్థితుల గురించి మరిచిపోయాడు.

అతను ప్రతి రోజూ హోటళ్ళలో పడి తినటానికి,
ఖరీదైన బట్టలకు, ఆటోల్లో ఎక్కి
తిరగటానికి వారానికి సినిమాలకు వెళ్ళటానికి డబ్బు
ఖర్చు పెట్టడం మొదలు పెట్టాడు. అతనికి ఒక
స్నేహితుడి వల్ల బార్‌కు వెళ్ళే అలవాటు కూడా
అయింది. అందువల్లనే అతను తండ్రికి తరువాత
నెలలో డబ్బు పంపించలేదు. కనీసం ఉత్తరం కూడా
వ్రాయలేదు. కొన్ని రోజుల తరువాత రామనాథానికి
తండ్రి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది.
తాను ఇబ్బందిగా ఉందని, వెంటనే డబ్బు పంపించ
మనీ వ్రాశాడు తండ్రి. కానీ, ఆ ఉత్తరానికి కూడా
రామనాథం జవాబు వ్రాయలేదు.

రామనాథానికి అదే ఆఫీసులో పని చేస్తున్న
క్రైస్తవ మేరీతో పరిచయం ఏర్పడింది. అదే
క్రమంగా ఆమెతో పరిచయాన్ని పెంచుకున్నాడు.
కొన్ని రోజుల తరువాత వాళ్ళిద్దరూ ప్రేమలో
పడిపోయారు. మేరీకి అతను ఎప్పుడెప్పుడు డబ్బు
ఖర్చు పెడుతుంటాడని తెలుసు కానీ, బార్‌కు వెళ్ళి
తాగుతాడనే విషయం తెలియదు. ఆమె అతన్ని
మనస్ఫూర్తిగా ప్రేమించింది.

కొన్ని రోజుల తరువాత రామనాథం మేరీ పెళ్ళి
చేసుకోవాలనుకున్నారు.

ఆ నిర్ణయం తరువాత రామనాథం తను మేరీని
పెళ్ళి చేసుకోబోతున్నట్లు తల్లిదండ్రులకు ఉత్తరం
వ్రాశాడు. తండ్రి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది
శాస్త్రి ఇలా వ్రాశాడు:

"చిరంజీవి రామనాథాన్ని ఆశీర్వదించి వ్రాయునది
నువ్వు వ్రాసిన ఉత్తరం చేరినది. ఆ ఉత్తరం వల్ల
నువ్వు మన వంశం గురించి, మన కుల గోత్రాల
గురించి, మన కుటుంబపరిస్థితుల గురించి పూర్తిగా
మరిచి పోయావనే విషయం అర్థమైంది. నీకు
పెళ్ళి కాలేదు. ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. ముందు
నువ్వు వాళ్ళ గురించి ఆలోచించు. తరువాత నీ పెళ్ళి
మాట. అయినా నువ్వు ఆ క్రైస్తవ అమ్మాయిని

పెళ్ళి చేసుకుంటే అసలు ఏమౌతుందో? నువ్వు ఇలా
చేస్తున్నావని తెలిస్తే మీ అమ్మ ఇష్టపడదు. సహించదు.
నువ్వు ఆ పెళ్ళి చేసుకోవటానికి వీల్లేదు. నువ్వు ఆ
అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే నువ్వు మీ అమ్మను
చంపినట్లే లెక్క. ఆ తరువాత నీ ఇష్టం."

ఆ ఉత్తరం చదివి నవ్వుకున్నాడు. రామనాథం.
నాలుగు రోజులకు రామనాథం మేరీని పెళ్ళి చేసు
కున్నాడు. పెళ్ళి చేసుకున్న నాలుగు రోజులకు
తండ్రికి ఇలా వ్రాశాడు:

"నాన్నా!

నువ్వు చెప్పినట్లు వినటానికి, నీ పెదరికంపునకు
భయపడటానికి నేను చిన్నపిల్లవాడిని కాను. నేను
మీ మీద ఆధారపడి లేను. నా పెళ్ళి నా ఇష్టం.
నాకు ఇష్టం వచ్చిన అమ్మాయిని చేసుకునే హక్కు
ఉంది. నాకు కులాలు మీద మతాల మీద నమ్మకం
లేదు. అందుకే నాలుగు రోజుల క్రితం
పెళ్ళి చేసుకున్నాను. నువ్వు నా మాటను కాదన్నావు
కాబట్టి ఇక మీకు, నాకు ఎటువంటి సంబంధమూ
లేదు. నేను మీ కొడుకును కాదని అనుకోండి.
ఇక చెల్లెళ్ళ పెళ్ళి విషయం. వాళ్ళ గురించి నాకు
ఎటువంటి బాధ్యతా లేదు. వాళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యా
వలసిన బాధ్యత నీ మీదనే ఉంది. ఇకముందు నువ్వు
నాకు ఉత్తరాలు వ్రాయవద్దు."

ఇలా వ్రాయటం ద్వారా రామనాథం తన కుటుంబా
న్నంతటినీ వదిలించుకుని తనంతట తనే బాధ్యతల
నుంచి విముక్తి పొందాడు.

* * *

రామనాథం మేరీతో కొత్త కాపురం మొదలు
పెట్టాడు. అతనికి మేరీతో నాలుగు నెలలు సంసారం
చేసేసరికి విసుగనిపించింది. మేరీ మీద అతనికి ఉన్న
ప్రేమ, ఆమె వల్ల అతనికి ఉన్న ఆకర్షణ అన్నీ
పోయాయి. అతను రోజూ బార్‌కు వెళ్ళి బాగా తాగి
రాత్రి పన్నెండు గంటలకూ, ఒంటి గంటకూ
రావటం మొదలు పెట్టాడు. మేరీకూడా అతనిలో
వచ్చిన మార్పును గుర్తించింది.

అతనికి మంచిగా చెప్పింది. "మీరు ఈ తాగుడు
మానెయ్యండి. తాగుడు మనిషిని తినేస్తుంది. డబ్బును
ఇలా తగలెయ్యటానికి మీకు మనసెలా ఒప్పు
తోంది? నా మాట వినండి" అన్నది.

అయినా రామనాథం వినలేదు.

"తాగకుండ నేను బతకలేను. నువ్వు లేకుండా
అయినా నేను బతకగలను. తాగవద్దని ఎంతమంది
చెప్పినా నేను మానెయ్యలేను. ఇక నువ్వు నాకు
ఇటువంటి కబుర్లు చెప్పవద్దు" అన్నాడు రామనాథం.

మేరీ అయినా వినకుండ మరొక రోజు అతనికి
తాగవద్దని గట్టిగా చెప్పింది. ఈ సారి రామనాథం
ఊరుకోలేదు. మేరీ చెంప మీద కొట్టాడు కోపంగా.

ఆ తరువాత రామనాథం మేరీని చాలా సార్లు
కొట్టాడు. అతని దగ్గర డబ్బులు అయిపోగానే
మేరీ జీతం డబ్బుల్నికూడా బలవంతంగా లాక్కుని
తాగటం మొదలు పెట్టాడు. ఎదురుగా అడిగితే
చచ్చేటట్లు కొట్టాడు.

రామనాథం ఎంతటి స్వార్థపరుడో మేరీకూడా
అర్థం చేసుకుంది. అతన్ని పెండ్లి చేసుకుని పెళ్ళి

చేసుకున్నందుకు ఎంతగానో కుమిలిపోయింది. ఆ
తరువాత అతనితో కాపురం చెయ్యలేక వెళ్ళిపోయింది.

మేరీ తన దగ్గర నుంచి వెళ్ళిపోయినందుకు
రామనాథం కొంచెంకూడా బాధ పడలేదు. పైగా సంతోషిం
చాడు తనకు మేరీ పీడ వదిలినందుకు.

* * *

రాత్రి పది గంటలు అయింది.

రామనాథం బార్ లోంచి బయటికి వచ్చాడు.
అతను రోడ్డు మీదకి రాగానే అతనికి తన
వయసువాడే ఉన్న ఒక మనిషి కనిపించాడు. అతను
రామనాథాన్ని చూడగానే ఆగిపోయాడు.

"నన్ను గుర్తు పట్టావా?" అని అడిగాడు
అతను రామనాథాన్ని.

"గుర్తు పట్టలేదు" అన్నాడు రామనాథం.

"నువ్వు గుర్తు పట్టలేవని నాకు తెలుసు. నేను
రాజారావుని. బి. ఎ. లో నీ క్లాస్‌మేటుని. మీ
ఊరి వాడిని" అన్నాడు అతను.

"ఓ! నువ్వు రాజారావువా? కులాసానా?" అన్నాడు
రామనాథం.

"నేను కులాసాగానే ఉన్నాను. కాని నువ్వు కులాసాగా
లేవని మీ అమ్మ, నాన్న, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు.

**ఆనందం సీతాకోక చిలుక వంటిది.
పట్టుకుందామని వెన్నంటి వెళితే చేతికి
చిక్కదు ఏనాడూ. కాని, వ్యర్థమైన
ఇలాంటి ప్రయత్నం చేయక స్తిమి
తంగా కూర్చుంటే మన మీద వాలి
వచ్చు.**

—నెథానియల్ హాథార్న్

నీ కుటుంబమంతా. వాళ్ళ గురించి నీకు ఏమీ తెలియ
దనుకుంటాను. మీ నాన్నలో శక్తి ఉడిగిపోయి
మంచం పట్టాడు. మీ అమ్మకు క్యాన్సర్ అని
చెప్పారు. ఇద్దరూ ఇక ఎక్కువ రోజులు బతకరు.
నీ తమ్ముళ్ళిద్దరూ చదువు మానేసి ఉపాధానికి
వెళుతున్నారు. మీ చెల్లెళ్ళు కొంతమంది ఇళ్ళలో
వంట పనులు, ఇతర పనులు చేస్తున్నారు. నీ
కుటుంబ మంతా చితికి పోయింది. అయినా, నీకు
నీవు పట్టినట్టు కూడా లేదనుకుంటాను. నీ స్వార్థం
నువ్వు చూసుకున్నావు. ఈ రోజు నువ్వు ఇంత వాడివి
కావటానికి కారకులయిన వారిని మరిచిపోయావు.
ఎవరు నీ వల్ల మేలు పొందారు? నీ భార్యకూడా
నిన్ను వదిలి వెళ్ళిపోయిందని తెలిసింది. నువ్వు
ఎందుకోసం బతుకుతున్నావో నాకు అర్థం కావటం
లేదు. నీ వల్ల ఎవరికి ప్రయోజనం? నిజంగా నీలో
ఏ మాత్రం మానవత్వ మున్నా నువ్వు ఈ రాత్రికే
ఆత్మహత్య చేసుకుంటావు" అని అతను గబగబా
వెళ్ళిపోయాడు.

ఆ మాటలతో రామనాథానికి మత్తు దిగి
పోయినట్లనిపించింది. అందుకని అతను వెనక్కు
తిరిగి మళ్ళీ బార్‌లోకి నడిచాడు. ★